నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna



## ఫోర్బ్స్ - 2025

ఫోర్బ్స్ విడుదల చేసిన ఫోర్బ్స్ టాప్ 10 బిలియనీర్ల జాబితా-2025లో 420 బిలియన్ డాలర్లకు పైగా సంపదతో టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుడిగా మొదటి స్థానంలో నిలిచాడు. జెఫ్ బెజోస్ (అమెజాన్, 33.5 బి.డా) 2, ల్యారీ ఎలిసన్ (ఒరాకిల్, 209.7 బి.డా) 3, మార్క్ జుకర్ బర్గ్ (మెటా, 202.5 బి.డా) 4, బెర్నార్డ్ ఆర్నాల్ట్ (ఎల్‌వీఎంహెచ్, 168.8 బి.డా) 5, ల్యారీ పేజ్ (గూగుల్, 156 బి.డా) 6, సెర్గీ బ్రిన్ (ఆల్ఫాబెట్, 149 బి.డా) 7, వారెన్ బఫెట్ (బెర్క్‌షైర్ హాత్‌వే, 141.7 బి.డా.) 8, స్టీవ్ బామర్ (124.3 బి.డా) 9, జెన్సన్ హువాంగ్ (ఎన్విడియా, 117.2 బి.డా) 10వ స్థానాల్లో నిలిచారు. ఫోర్బ్స్ ప్రపంచంలో సంపన్నుల జాబితాను 1987, మార్చిలో మొదటిసారి విడుదల చేసింది.

# దేశాల ఆరోగ్య ప్రమాణాల స్థితిని ఎలా అంచనా వేస్తారు?

**డిసెంబర్ 25 తరువాయి..**

**మత పరంగా అత్యధిక శాతం జనాభా**

1) క్రైస్తవులు (217.32 కోట్లు)- అమెరికా, బ్రెజిల్
2) ముస్లింలు (159.85 కోట్లు)- ఇండోనేషియా, పాకిస్థాన్, భారతదేశం
3) హిందువులు (103.33 కోట్లు)- భారతదేశం, నేపాల్
4) బౌద్ధులు (48.75 కోట్లు)- చైనా, జపాన్

**అత్యధిక జనాభా మాట్లాడే భాషలు**

1) మాండరిన్ (చైనా) 2) స్పానిష్
3) ఇంగ్లిష్ 4) హిందీ
5) అరబిక్

- ప్రపంచ వ్యాప్తంగా అధికారికంగా ఏ మతాన్ని పాటించని జనాభా- 112.65 కోట్లు

**భారతదేశంలో జనాభా విస్తరణ**

- జనాభా పెరుగుదల దేశంలో సంభవించిన జననాలు, మరణాలు, వలసల సంఖ్య ఆధారంగా నిర్ధారిస్తారు.
- జననాలు, మరణాల కంటే ఎక్కువగా ఉంటూ ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన ప్రజలు ఎక్కువగా ఉంటే 'జనాభా వృద్ధి' జరిగింది అంటారు.

**జనాభా విస్తరణను ప్రభావితం చేసే అంశాలు**

1) నైసర్గిక స్వరూపం
2) సహజ ఉద్భిజ సంపద
3) శీతోష్ణస్థితి 4) మృత్తికలు 5) రవాణా సౌకర్యాలు

- వ్యవసాయాభివృద్ధికి అనుకూలంగా ఉన్న ప్రాంతాల్లో జనాభా ఎక్కువగా కేంద్రీకృతమైంది.
- వ్యవసాయకంగా, పారిశ్రామిక అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో జీవనోపాధి అధికం.
- 2011 ప్రకారం మరణాల రేటు ప్రతి 1000 మందికి 7-10 మధ్య ఉంది.
- ఈ రేటు 1951లో 20-25 మధ్య ఉంది.
- జనాభా పెరుగుదల అధికంగా ఉండటానికి మరణాల తగ్గుదల కూడా కారణమే.

**దేశంలో మరణాల రేటు తగ్గుదలకు కారణాలు**

1) పోషకాహార లభ్యత
2) పారిశుద్ధ్య సౌకర్యాలు
3) రక్షిత మంచినీటి
4) అంటువ్యాధుల నివారణ
5) వైద్య సౌకర్యాలు
6) జీవన ప్రమాణాల పెరుగుదల

- ఒక దేశం మరణాల రేటును బట్టి ఆ దేశ ఆరోగ్య ప్రమాణాల స్థితిని అంచనా వేస్తారు.
- దేశంలో మరణాల రేటు మధ్యస్థ దశలో ఉందని చెప్పవచ్చు.

**జనాభా లక్షణాలు**

1) జనసాంద్రత 2) అక్షరాస్యత
3) జనాభా పరిమాణం 4) గ్రామీణ-పట్టణ జనాభా
5) లింగ నిష్పత్తి 6) వయసుల వారీగా వర్గీకరణ
7) ఆయుఃప్రమాణం

**జనసాంద్రత:** ఒక చ.కి.మీ వైశాల్యాన్ని కలిగి ఉన్న ప్రాంతంలో నివసించే జనాభాను ఆ ప్రాంత 'జనసాంద్రత' అంటారు.

- 2011 లెక్కల ప్రకారం దేశ జనసాంద్రత 382గా ఉంది.
- జీవనానికి అనుకూలంగా ఉండి అధిక జీవనోపాధిని కలిగి ఉన్న ప్రాంతాలు అత్యధిక జనసాంద్రతను కలిగి ఉన్నాయి.
- అత్యల్ప జనసాంద్రత ప్రాంతాలు: చ.కి.మీ కు 100 లేదా అంతకంటే తక్కువ మంది జనాభా ఉన్న ప్రాంతాలు.

1) అరుణాచల్‌ప్రదేశ్- 17 (జనసాంద్రత)
2) మిజోరం- 32
3) అండమాన్ నికోబార్ దీవులు- 46
4) సిక్కిం- 86

**అల్ప జనసాంద్రత ప్రాంతాలు:** చ.కి.మీ కు 101-250 మంది జనాభా ఉన్న ప్రాంతాలు.

1) మేఘాలయ- 103 2) హిమాచల్‌ప్రదేశ్- 109
3) మణిపూర్- 111 4) నాగాలాండ్- 120

**మాధ్యమిక జనసాంద్రత ప్రాంతాలు:** చ.కి.మీ కు 251-500 మంది జనాభా ఉన్న ప్రాంతాలు.



- భారతదేశ సగటు జనసాంద్రత 382 కూడా ఈ జాబితాలోకి వస్తుంది.

1) గుజరాత్- 258 2) కర్ణాటక- 276
3) ఆంధ్రప్రదేశ్- 277 4) త్రిపుర- 305
5) తెలంగాణ- 312

**అధిక జనసాంద్రత ప్రాంతాలు:** చ.కి.మీ కు 501-1000 మంది జనాభా ఉన్న ప్రాంతాలు.

1) ఉత్తరప్రదేశ్- 690 2) దాద్రానగర్ హవేలి- 700
3) కేరళ- 809 4) పశ్చిమ బెంగాల్- 1028
5) బీహార్- 1166

**అత్యధిక జనసాంద్రత ప్రాంతాలు:** చ.కి.మీకు 1000 లేదా అంతకంటే ఎక్కువ జనాభా ఉన్న ప్రాంతాలు.

1) ఢిల్లీ- 11,320 2) చండీఘర్- 9252
3) పుదుచ్చేరి- 2598 4) లక్షదీవులు- 2013

**జనాభా పరిమాణం**

- ప్రపంచంలో రెండో స్థానం, 17.5 శాతం వాటాను, 6వ వంతు జనాభాను భారతదేశం కలిగి ఉంది.
- 1975 నుంచి 2010 మధ్యకాలంలో దేశ జనాభా దాదాపు రెట్టింపయ్యింది.
- 2000లో దేశ జనాభా 100 కోట్లకు చేరుకుంది.
- దేశంలో మొదటిసారి జనాభా పెరుగుదల రేటు 1971లో గరిష్ఠంగా 24.8 శాతానికి చేరింది.
- 1981లో 24.7 శాతం, 1991లో 23.9 శాతం, 2001 21.5 శాతం, 2011లో 17.7 శాతం తగ్గినా ఆశించినంత తగ్గలేదు.

**2011 లెక్కల ప్రకారం..**

- భారతదేశ జనాభా- 121,01,93,422
- పురుషులు- 62,37,24,248 (51.47 శాతం)
- మహిళలు- 58,64,69,174 (48.53 శాతం)

**అత్యధిక జనాభా గల రాష్ట్రాలు**

1) ఉత్తరప్రదేశ్- 19,98,12,341
2) మహారాష్ట్ర- 11,23,74,333
3) బీహార్- 10,40,99,452
4) పశ్చిమ బెంగాల్- 9,12,76,115
5) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్- 8,45,80,777

**అత్యల్ప జనాభాగల కేంద్రపాలిత ప్రాంతాలు**

1) ఢిల్లీ- 1,67,87,941
2) పుదుచ్చేరి- 12,47,953
3) చండీగఢ్- 10,55,450

**అత్యల్ప జనాభా గల రాష్ట్రాలు**

1) సిక్కిం- 6,10,577
2) మిజోరం- 10,97,206
3) అరుణాచల్‌ప్రదేశ్- 13,83,727

**అత్యల్ప జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1) లక్షద్వీప్- 64,473
2) డామన్ డయ్యూ- 2,43,247
3) దాద్రానగర్ హవేలి- 3,43,709

**అత్యధిక పురుష జనాభా గల రాష్ట్రాలు**

1) ఉత్తరప్రదేశ్- 10,44,80,510
2) మహారాష్ట్ర- 5,82,43,056
3) బీహార్- 5,42,78,157

**అత్యధిక మహిళా జనాభా గల రాష్ట్రాలు**

1) ఉత్తరప్రదేశ్- 9,53,31,831
2) మహారాష్ట్ర- 5,41,31,277
3) బీహార్- 4,98,21,295

**అల్ప పురుష జనాభా గల కేంద్రపాలిత ప్రాంతాలు**

1) లక్షద్వీప్- 33,123
2) డామన్ డయ్యూ- 1,50,301
3) దాద్రానగర్ హవేలి- 1,93,760

**అల్ప మహిళా జనాభా గల రాష్ట్రాలు**

1) సిక్కిం- 2,87,507
2) మిజోరం- 5,41,867
3) అరుణాచల్‌ప్రదేశ్- 6,69,815

- కేరళ, పుదుచ్చేరిలో మాత్రమే మహిళా జనాభా పురుషుల కంటే ఎక్కువ.

పోటీపరీక్షల ప్రత్యేకం జాగ్రఫీ

**కేరళ జనాభా- 3,34,06,061**

- పురుషులు- 1,60,27,412
- మహిళలు- 1,73,78,649

**పుదుచ్చేరి జనాభా- 12,47,953**

- పురుషులు- 6,12,511
- మహిళలు- 6,35,442
- 2030 నాటికి భారతదేశ జనాభా 150 కోట్లకు, 2050 నాటికి 170 కోట్లకు చేరుకుంటుంది.

**గ్రామీణ, పట్టణ జనాభా**

- స్వాతంత్ర్యం తర్వాత 1901లో పట్టణ జనాభా 25.85 మిలియన్ల నుంచి 2011 నాటికి 377.11 మిలియన్లకు చేరింది.
- కారణం ప్రజలు ఎక్కువగా వలస వెళ్లడం.
- 2001లో 27.81 శాతంగా ఉన్న పట్టణీకరణ స్థాయి, 2011లో 31.16 శాతానికి చేరింది.
- గ్రామీణ జనాభా 2001లో 72.19 శాతం నుంచి 2011 వరకు 68.84 శాతానికి తగ్గింది.
- 2011 జనాభా లెక్కల ప్రకారం.. భారతదేశం మొత్తం గ్రామీణ జనాభా- 83.8 కోట్లు (68.84 శాతం)
- మొత్తం పట్టణ జనాభా- 37.7 కోట్లు (31.16 శాతం)

**పట్టణ జనాభా శాతం అధికంగా ఉన్న రాష్ట్రాలు**

1) గోవా- 62.17 శాతం
2) మిజోరం- 52.11 శాతం
3) తమిళనాడు- 48.40 శాతం

**పట్టణ జనాభా శాతం అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు**

1) ఢిల్లీ- 97.5 శాతం
2) చండీగఢ్- 97.25 శాతం
3) లక్షద్వీప్- 78.07 శాతం

**పట్టణ జనాభా శాతం అత్యల్పంగా ఉన్న రాష్ట్రాలు**

1) హిమాచల్‌ప్రదేశ్- 10.03 శాతం
2) బీహార్- 11.29 శాతం
3) అసోం- 14.10 శాతం

**పట్టణ జనాభా శాతం అల్పంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు**

1) అండమాన్ నికోబార్ దీవులు- 35.67 శాతం
2) దాద్రానగర్ హవేలి- 46.62 శాతం
3) పుదుచ్చేరి- 68.31 శాతం

**గ్రామీణ జనాభా శాతం అధికంగా ఉన్న రాష్ట్రాలు**

1) హిమాచల్‌ప్రదేశ్- 89.97 శాతం
2) బీహార్- 88.71 శాతం
3) అసోం- 85.90 శాతం

**గ్రామీణ జనాభా శాతం అల్పంగా ఉన్న రాష్ట్రాలు**

1) గోవా- 37.83 శాతం
2) మిజోరం- 47.89 శాతం
3) తమిళనాడు- 51.60 శాతం

**గ్రామీణ జనాభా శాతం అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు**

1) అండమాన్ నికోబార్ దీవులు- 64.33 శాతం
2) దాద్రానగర్ హవేలి- 53.38 శాతం
3) పుదుచ్చేరి- 31.69 శాతం

**2011 ప్రకారం దేశంలో అత్యధిక జనాభాను కలిగిన నగరాలు**

1) ముంబై- 18.41 మిలియన్లు
2) ఢిల్లీ- 16.31 మిలియన్లు
3) కోల్‌కతా- 14.11 మిలియన్లు
4) చెన్నై- 8.70 మిలియన్లు
5) బెంగళూరు- 8.50 మిలియన్లు
6) హైదరాబాద్- 7.75 మిలియన్లు

**స్త్రీ, పురుష జనాభా నిష్పత్తి/ లింగ నిష్పత్తి**

- జనాభాలోని ప్రతి 1000 మంది పురుషులకు ఉన్న మహిళల సంఖ్యను స్త్రీ, పురుష నిష్పత్తి లేదా లింగ నిష్పత్తి అని అంటారు.

**దేశంలో లింగ నిష్పత్తి క్రమం**

- 1951- 946
- 1961- 941
- 1971- 930
- 1981- 934
- 1991- 927
- 2001- 933
- 2011- 943
- 1991లో అత్యల్పంగా నిష్పత్తి 927 మాత్రమే నమోదై తర్వాత పెరుగుతూ 2011లో గరిష్ఠంగా 943కు చేరింది.
- 2022 నవంబర్‌లో చేసిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం ప్రతి 1000 మంది పురుషులకు 1020 మంది మహిళలున్నట్లుగా నమోదైంది.
- దీని ప్రకారం తొలిసారి లింగ నిష్పత్తిలో మహిళలు పురుషుల కంటే అధికంగా ఉన్నారు.
- 2011 ప్రకారం దేశ లింగ నిష్పత్తి- 943:1000

**లింగ నిష్పత్తి అధికంగా ఉన్న రాష్ట్రాలు**

1) కేరళ- 1084
2) తమిళనాడు- 996
3) ఆంధ్రప్రదేశ్- 993
4) ఛత్తీస్‌గఢ్- 991
5) మేఘాలయ- 989

**లింగ నిష్పత్తి అధికంగా ఉన్న కేంద్రపాలిత ప్రాంతాలు**

1) పుదుచ్చేరి- 1037
2) లక్షద్వీప్- 946
3) అండమాన్ నికోబార్- 876

**లింగ నిష్పత్తి అత్యల్పంగా ఉన్న రాష్ట్రాలు**

1) హర్యానా- 879
2) జమ్మూ కశ్మీర్- 889
3) సిక్కిం- 890
4) పంజాబ్- 895
5) ఉత్తరప్రదేశ్- 912

**లింగ నిష్పత్తి అత్యల్పంగా ఉన్న కేంద్ర పాలిత ప్రాంతాలు**

1) డామన్ డయ్యూ- 619
2) దాద్రానగర్ హవేలి- 774
3) చండీగఢ్- 818
4) ఢిల్లీ- 868

**లింగ నిష్పత్తి అధికంగా ఉన్న జిల్లాలు**

1) మాహే (పుదుచ్చేరి)- 1184
2) ఆల్మోరా (ఉత్తరాఖండ్)- 1139
3) కన్నూర్ (కేరళ)- 1136

**లింగ నిష్పత్తి అల్పంగా ఉన్న జిల్లాలు**

1) డామన్ (డామన్ డయ్యూ)- 534
2) లేహ్ (జమ్మూ కశ్మీర్)- 690
3) తవాంగ్ (అరుణాచల్‌ప్రదేశ్)- 714

**పిల్లల లింగ నిష్పత్తి**

- 0-6 సంవత్సరాల మధ్య వయసు కలిగి, ప్రతి 1000 మంది బాలురకు ఉన్న బాలికల సంఖ్యను పిల్లల లింగ నిష్పత్తి అంటారు.
- దేశంలో 0-6 సంవత్సరాల మధ్య వయసు ఉన్న పిల్లల లింగ నిష్పత్తి 1991 నుంచి క్రమంగా తగ్గుతూ వస్తుంది.
- 1991- 945
- 2001- 927
- 2011- 919
- 2011 ప్రకారం దేశంలో పిల్లల లింగ నిష్పత్తి- 919:1000

**జీ గిరిధర్**
సివిల్స్ ఫ్యాకల్టీ
ఉస్మానియా యూనివర్సిటీ
హైదరాబాద్, 9966330068

